ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మతం పేరుతో బిజెపి చిచ్చు..

- ఏపీలో అభివృద్ధి కనిపించడం లేదు..
- రేపల్లెలో కాంగ్రెస్ పార్టీ

రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల

మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-రేపల్లె

బీజేపీ మతతత్వ పార్టీ అని.. మతం పేరుతో చిచ్చు పెట్టాలని, చలి కాచుకోవాలన్నదే బీజేపీ మంత్రమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల విమర్శించారు. వైఎస్ షర్మిల చేపట్టిన న్యాయ యాత్ర బుధవారం బాపట్ల జిల్లాలోని రేపల్లెలోకి ప్రవేశించింది. పట్టణంలో బస్టాండ్ సెంటర్లో జరిగిన రోడ్‌షోలో ఆమె మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి హయాంలో అభివద్ధి కనుమరుగైపోయిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి రేపల్లె వచ్చినప్పుడు కృష్ణా నదిపై రెండు చెక్ డ్యామ్‌లు నిర్మిస్తామని, లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని, ఆక్వా పార్క్ నిర్మిస్తామని, వంద పడకల హాస్పిటల్ నిర్మిస్తామని ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని.. ఇచ్చిన హామీల్లో ఒక్క హామీ కూడా నెరవేరలేదని విమర్శించారు. టీడీపీ-వైసీపీ దొందూదొందేనని షర్మిల దుయ్యబట్టారు. బీజేపీకి సహకరిస్తున్న ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటెయ్యాలని నిలదీశారు. ఏపీలో అభివద్ధి కనిపించడం లేదని, పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని ఆరోపించారు. ఏపీపై రూ.10 లక్షల కోట్లకుపైగా అప్పుల భారం ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాలేకపోయారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేక హోదా కోసం పోరాడిన జగన్.. సీఎం అయిన తర్వాత ఒక్కసారైనా ప్రత్యేక హోదా గురించి పోరాడారా.? అని ధ్వజమెత్తారు. జగనన్న మద్యపాన నిషేధం చేస్తానని మాట నిలబెట్టుకోలేదన్నారు. ప్రత్యేక హోదా అన్నారని, ఆ మాటా నిలబెట్టుకోలేదని, ఇదేనా వైఎస్‌ఆర్ ఆశయాలను నిలబెట్టడం అంటే? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. వైఎస్సార్ ఆశయాలు ఒక్క కాంగ్రెస్‌లోనే ▶ 2లో

ఊపందుకున్న ప్రచారం

ఇంటింటికీ అభ్యర్థులు..

కుటుంబసభ్యులు

టంగుటూరు మండలం, ఆలకూరపాడులో బుధవారం రాత్రి ప్రచారం చేస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒక వైపు నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. ఈ ప్రక్రియ కూడా గురువారం నాటితో ముగియనుంది. ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు దాదాపుగా అందరూ నామినేషన్ వేశారు. బుధవారం నాడు పలువురు అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించి.. నామినేషన్లు వేశారు. ఒంగోలు, గిద్దలూరు, కనిగిరి, రేపల్లెలో తెలుగుదేశం అభ్యర్థులు దామచర్ల, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, అనగాని సత్యప్రసాద్ భారీ సమీకరణలతో నామినేషన్లు వేయగా చీరాల్లో వైసిపి అభ్యర్థి కరణం వెంకటేష్ భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. ఇప్పటికే నామినేషన్లు వేసిన అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు ప్రచారంలోకి దిగారు. ముమ్మరంగా తిరుగుతున్నారు. ఇంటింటికీ పోతున్నారు. ఓటర్లను కలుసుకుంటున్నారు. పార్టీ మేనిఫెస్టోలతో ముద్రిస్తున్న కరపత్రాలను అందిస్తున్నారు. పేదలకు సాయాలు చేస్తున్నారు. గ్రామాల్లో పార్టీల అభ్యర్థుల ప్రచారాలతో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. అభ్యర్థులకు మద్దతుగా వారి సతీమణులు, కుమారులు, కుమార్తెలు, కోడళ్లు ప్రచారంలోకి దిగారు. ఓటర్లను కలుస్తున్నారు. వివిధ వర్గాలతో మాట్లాడుతున్నారు. ఓటేయాలని కోరుతున్నారు. వినూత్న ప్రచారాలకు దిగుతున్నారు. వీధుల్లో చిరువ్యాపారులు, కార్మికులు, పేదలను ఎక్కువగా కలిసి మాట్లాడుతున్నారు. వృద్ధులను ప్రత్యేకంగా ▶ 2లో

వైసిపి సంతనూతలపాడు అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మేరుగు నాగార్జున

కనిగిరిలో నామినేషన్ సందర్భంగా టిడిపి అభ్యర్థి ఉగ్ర ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

తుది దశకు నామినేషన్ల పర్వం

- ఒక్క రోజు 75 నామినేషన్లు దాఖలు
- ఒంగోలు పార్లమెంట్‌కి 8
- అసెంబ్లీలకు 67 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం తుది అంకానికి చేరుకుంది. బుధవారం ఒక్క రోజే 75 నామినేషన్లు దాఖలు కావటం గమనార్హం. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి 8 నామినేషన్లు, జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు 67 మొత్తం 75 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి మద్దతుదారులతో ర్యాలీలు, ప్రదర్శనలు చేపట్టి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను ▶ 7లో

నామినేషన్ వేస్తున్న వైసిపి చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్

ఒంగోలులో నామినేషన్ వేసేందుకు భారీ ర్యాలీతో వెలుతున్న దామచర్ల జనార్ధన్

చోరీ కేసును

రెండు రోజుల్లోనే ఛేదించారు..

- అదుపులో నిందితులు
- 75 సవర్ల బంగారం రికవరీ
- పోలీసులను అభినందించిన ఎస్‌పి

రికవరీ చేసిన నగలను మీడియాకు చూపిస్తున్న ఎస్‌పి గరుడ్ సుమిత్ర సునీల్

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలో పమిడి పద్మశ్రీ ఇంట్లో దొంగతనం కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి.. రెండు రోజుల్లోనే కేసును ఛేదించారు. నిందితులను అరెస్టు చేసి, సొత్తును రికవరీ చేశారు. నిందితుల నుంచి 75 సవర్ల బంగారం(598 గ్రాములు), రూ.60 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ గరుడ్ సుమిత్ర సునీల్ బుధవారం ఒంగోలులో దొంగతనం కేసును ఛేదించిన పోలీసు టీమును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చీమకుర్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట మొదటి లైనులో నివాసముంటున్న మెప్మా ఆర్‌పి పమిడి పద్మశ్రీ భర్త తిరుపాలుతో కలిసి తన తమ్ముడి పెద్దకర్మ పని మీద బల్లికురవ మండలం పెద్దఅంబటిపూడికి ▶ 2లో

నామినేషన్ వేస్తున్న వైసిపి యర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

నామినేషన్ వేస్తున్న టిడిపి గిద్దలూరు అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి

నామినేషన్ వేస్తున్న కాంగ్రెస్ పార్టీ కనిగిరి అభ్యర్థి సుబ్బారెడ్డి

ఊపందుకున్న ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

పలకరిస్తున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అంటూ వైసిపి అభ్యర్థులు అడుగుతూ వెళుతున్నారు. అధికారంలోకి రాగానే రూ.4 వేలు పింఛన్ వస్తుందని తెలుగుదేశం అభ్యర్థులు ఎక్కువ ప్రచారంలో పెట్టారు. అందరూ పేదలను ఆకర్షించేందుకు, ఓట్లు పొందేందుకు నానా తిప్పలు పడుతున్నారు. ఒంగోలులో బాలినేనికి మద్దతుగా ఆయన సతీమణితో పాటు కొడుకు ప్రణీత్, కోడలు కావ్య అందరూ రంగంలోకి దిగగా.. తెలుగుదేశం అభ్యర్థి జనార్దన్‌కు మద్దతుగా ఆయన సతీమణి నాగసత్యలతతో పాటు కుమార్తెలు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటికి మద్దతుగా ఆయన సతీమణితో పాటు కుమారుడు హర్షవర్ధన్ ముమ్మర ప్రచారంలో ఉన్నారు. దర్శిలో వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ గెలుపు కోసం ఆయన సతీమణి నందినితో పాటు ఆయన తల్లి, జడ్పీఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట కుమారుడు రాఘవరెడ్డి ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇలా అన్ని చోట్లా అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులను కలుపుకొని వారి కుటుంబీకులు ఈ సారి ఎక్కువగా ప్రచారంలో కనిపిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థుల గెలుపు కోసం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. బుధవారం నాడు బాపట్ల జిల్లాలో పలు సభల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. బిజెపి, తెలుగుదేశం, వైసిపిలపై ధ్వజమెత్తారు. ఏపీలో దోస్తీ కోసం తెలుగుదేశం, వైసిపి పాకులాడుతున్నాయని విమర్శించారు. దోచుకోవడం దాచుకోవడమే వారి పనిగా ఉందని వైఎస్‌షర్మిల రేపల్లెలో జరిగిన ప్రచారసభలో విమర్శించారు. జిల్లాలో సిఎం జగన్, తెలుగుదేశం అధినేత చంద్రబాబు పర్యటనలకు ఆయా పార్టీల అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. జనసేన నేత పవన్‌కళ్యాణ్‌ను ప్రచారానికి రప్పించేందుకు సన్నాహాల్లో ఉన్నారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. ప్రచారం మరింత వేగం కానుంది.

మతం పేరుతో బిజెపి చిచ్చు..

(మొదటిపేజీ తరువాయి)

నెరవేరాయని, వైఎస్సార్‌ను ప్రేమించే ప్రజలు ఆయన ఆశయాల కోసం నిలబడదామని పిలుపునిచ్చారు. వైఎస్సార్ బిడ్డతో చేతులు కలపాలని.. ఆంధ్ర రాష్ట్రంలో మళ్ళీ వైఎస్సార్ ఆశయాలను సిద్ధింపజేద్దామన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.రెండు లక్షల రైతు రుణాలు మాఫీ చేస్తామన్నారు. మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందజేస్తామని చెప్పారు. ప్రతి పేద కుటుంబానికీ రూ.5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మిస్తామన్నారు. రాష్ట్రానికి 10 ఏళ్ల ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు. 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జెడి శీలం, రేపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావుని గెలిపించాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేలా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఇండియా వేదికలో భాగంగా 27 రాజకీయ పార్టీలు బిజెపిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, సీపీఐ పక్షాన నిలబడినటువంటి అభ్యర్థులకు గెలిపించాలన్నారు. కమ్యూనిస్టు వారసత్వం ఉన్న రేపల్లె గడ్డ మీద ఒక చరిత్ర సృష్టించాలన్నారు. రేపల్లె కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావుని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 21న సాయంత్రం వెళ్లారు. తాళ్లూరు మండలం, రామభద్రాపురానికి చెందిన వదిసేన వేణుగోపాలరెడ్డి, చీమకుర్తి దిన్నెపురానికి చెందిన షేక్ తరుణ్‌తో కలిసి 21న రాత్రి సమయంలో పమిడి పద్మశ్రీ ఇంటి తలుపు పగులగొట్టి లోపల బీరువాలో ఉన్న 75 సవర్ల బంగారం, రూ.60 వేల నగదు చోరీ చేశారు. 22న పమిడి పద్మశ్రీ దంపతులు ఇంటికి వచ్చి చూడగా తలుపు

చోరీ కేసును రెండు రోజుల్లోనే ఛేదించారు..

పగలగొట్టడాన్ని గమనించారు. నగలు,డబ్బు దొంగతనం జరిగినట్లు తెలుసుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ పర్యవేక్షణలో అడిషనల్ క్రైమ్ ఎస్పీ ఎస్వీ.శ్రీధర్‌రావు, ఒంగోలు డిఎస్పీ కిషోర్‌బాబు ఆధ్వర్యంలో చీమకుర్తి సిఐ దుర్గాప్రసాద్, సిఐ విజయకృష్ణ, ఎస్ఐ కృష్ణయ్య, సిబ్బంది కె.వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, శివ అనిల్, రాము, బాలాంజనేయులు, రఘు, అంజిబాబు, మొగల్‌సాహెబ్ ప్రత్యేక బృందాలు.. సాంకేతిక సహాయంతో బుధవారం నేరస్తులను చాకచక్యంగా అరెస్టు చేశారు. వారి నుంచి 75 సవర్ల బంగారం, రూ.60 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన

తాలూకా కానిస్టేబుల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఒంగోలు తాలూకా పియస్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ డి.ఎన్.బి రత్నబాబు/గోపి ను ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం సస్పెండ్ చేసినట్లు ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు-2024 షెడ్యూలు ను భారత ఎన్నికల సంఘం వారు విడుదల చేసి నప్పటి నుండి దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరిస్తూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ విధులను సమర్థవం తంగా నిర్వర్తించాలని, ఎట్టి పరిస్థితు లలో కూడా ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించరాదని జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి పలుమార్లు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ జారీ చేసిన మెమో ప్రకారం ప్రభుత్వోద్యోగి ప్రవర్తన నిష్పక్షపాతంగా ఉండాలన్నారు. ప్రభుత్వోద్యోగి ఎలాంటి రాజకీయ సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొనకూడదని పేర్కొన్నారు. ఎలాంటి ఏదైనా రాజకీయ పార్టీ నుండి ప్రయోజనం/బహుమతి పొందడం లేదా ఎన్నికల సమయంలో అనవసరమైన ప్రభావాన్ని చూపడానికి ప్రయత్నించడం వంటి ఏదైనా సంఘటన ప్రవర్తనా నియమాలకు విరుద్ధమన్నారు. అటువంటి ప్రభుత్వ ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని చెప్పారు. ఈ నెల 22న ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పియస్ పరిధిలో ఎఫ్‌సిఐ దగ్గరలో చెక్ పోస్ట్ విధులు నిర్వర్తించుచున్న కానిస్టేబుల్ డి.ఎన్.బి రత్నబాబు/గోపి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నాడన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జస్వంతరావు ఫిర్యాదు మేరకు కానిస్టేబుల్ పై ఒంగోలు టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు. సదరు కానిస్టేబుల్ ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించారని నిరూపణ అవడంతో వెంటనే సదరు కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

కిలో పొగాకు అత్యధిక ధర రూ.280

ప్రజాశక్తి-కొండపి: కొండపి వేలం కేంద్రానికి పచ్చవకి చెందిన రైతులు 644 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. వివిధ కారణాల 72 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.280, సరాసరి ధర రూ.245.01 పలికింది.

CHANGE OF NAME

I, **TUMMALAPUDI KUMARI** (Old Name), W/o. **MUDEDLLA KALI KANAKA DURGA RAO**, resident at D.NO.2-1-1-84, Arigavari Street, Near Ramayalam, Gaddalagunta, ONGOLE, Prakasam Dist, Andhra Pradesh - 523001, I have changed my name from **TUMMALAPUDI KUMARI** (Old Name) to **MUDEDLLA PRASANNA KUMARI** (New Name) W/o. **MUDEDLLA KALI KANAKA DURGA RAO**, Hence forth i will be known as **MUDEDLLA PRASANNA KUMARI**, will be applicable for all further purpose.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం, అనంతవరం గ్రామ శివారు సూరవారిపల్లె గ్రామానికి చెందిన గుంటుపల్లి శ్రీనివాసరావు గారి భార్య పద్మజకు సంబంధించిన సేల్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెంబర్ 2151/2015తో మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ జరిగింది. బల్లికురవ మండలం కొనిదెన గ్రామానికి చెందిన ఆస్తి సర్వే నెంబర్ 934/10లో మూడు ఎకరాల భూమి. ఈ నెల 15తేదీ అనగా 15-4-2024న సూరవరపు పల్లె నుండి మార్టూరుకు ఆటోలో వస్తుండగా సంబంధిత భూమి తాలూకు దస్తావేజులు పోయినవి. దొరికిన వారు క్రిందిచిరునామాకు తెలియ జేయగలరు.

ఇట్లు
గుంటుపల్లి పద్మజ, భర్త శ్రీనివాసరావు
యద్దనపూడి (మం),
సూరవరపుపల్లె (గ్రామం), బాపట్ల జిల్లా
సెల్ : 9381711352

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెంబరు.3/2023
ఓ.ఎస్.నెంబరు.71/2016

పేరం కొండారెడ్డి ... డి.హెచ్.ఆర్/వాది
వర్సెస్
ఇందూరి వెంకటేశ్వర్‌రెడ్డి ... జె.డి.ఆర్/ప్రతివాది
టు
ఇందూరి వెంకటేశ్వర్‌రెడ్డి
తండ్రి కోటిరెడ్డి వయసు 62 సం.లు.
రెసిడెంట్స్ ఆఫ్. పసుపుగల్లు గ్రామం,
ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

ఆర్డర్ 21 రూలు 22

పై నెంబరు పిటిషన్ లోని జె.డి.ఆర్ కు నోటీస్ జారీ నిమిత్తం కొన్ని పర్యాయములు బత్తాలు దాఖలు చేసినను ఆర్డర్ 21 రూలు 22 నోటీసు జారీ నిమిత్తం జె.డి.ఆర్ తన అడ్రస్‌లో లేడు అని శ్రీ కోర్టు ప్రాసెసర్వర్స్ నోటీసును జారీ చేయుటకు వీలు పడనందున శ్రీ కోర్టు వారు తేది : 30-04-2024 నోటీసు జారీ నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా జారీ అగుటకు తేదీ : 30-04-2024 కి వాయిదా వేసి ఉన్నారు. కనుక ఈ రోజున సదరు జెడిఆర్ పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని.లకు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై విషయం తెలుసు కొనవలెను. అట్లు కానిచో మీ పరోక్షమున వాజ్యం తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేది : 30-04-2024 ఇట్లు
వి.దుర్గారావు,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9966713052

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IP No:15/2022

షేక్ ఇమామ్‌వలి ..పిటీషనర్
V/s
కటకంశెట్టి హనుమంతరావు వగైరాలు
... రెస్పాండెంట్స్

To
R3) టింగి చిన్న నారాయణరెడ్డి తండ్రి నారాయణరెడ్డి R/o గాంధీనగర్, పొదిలి రోడ్, దర్శి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
R5) ఆలూరి జయప్రసాద్ తండ్రి డేవిడ్ విక్టర్, R/o మోటుపల్లి రోడ్డు, NTRకాలనీ, దరిశి గ్రామం ,దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
R6) నారపు శెట్టి హనుమంతరావు తండ్రి గురవయ్య R/o D.S.P ఆఫీస్ వెనుక పొదిలి రోడ్, దర్శి గ్రామం, దర్శి మండలం ,ప్రకాశం జిల్లా.
R7) కప్పల మాల కొండయ్య తండ్రి పిచ్చయ్య R/o రామాలయం ఎదురు, అద్దంకి రోడ్, దర్శి గ్రామం ,దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
R15) దామెర్ల సామ్రాజ్యం భర్త రమణయ్య R/o గంగవరం రోడ్డు, దరిశి గ్రామం, దర్శి మండలం ,ప్రకాశం జిల్లా.
R16) గుడిపల్లి వెంకటయ్య తండ్రి చిన్నయ్య అటెండర్ R/o పశు వైద్యశాల చౌటపాలెం రోడ్డు, దరిశి గ్రామం, దరిశి మండలం ,ప్రకాశం జిల్లా.
R17) యర్రంశెట్టి వెంకట్రావు తండ్రి ఏడుకొండలు R/o శివాజీ నగర్ గ్రామం, దర్శి నగర పంచాయతీ, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
R20) షేక్ అన్వర్ భాషా తండ్రి చిన్న మస్తాన్ R/o రామభద్రాపురం గ్రామం, తాళ్లూరు మండలం, ప్రకాశం జిల్లా.
R22) కె.హుస్సేనయ్య,R/o మోదేపల్లి గ్రామం కంభం మండలం, ప్రకాశం జిల్లా.
R23) ఉల్లి నాగూర్‌బాబు, తండ్రి రాములు R/o పోతవరం గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.
R26) షేక్ ఖాసిం తండ్రి మీరావలి, R/o భవాని సెంటర్, అద్దంకి టౌన్, బాపట్ల జిల్లా.
R27) డి.గోవిందరెడ్డి R/o గోపికృష్ణ థియేటర్ వెనుక, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా.
R28) దొండాటి రమణయ్య తండ్రి:చినసుబ్బారెడ్డి, R/o పొల్లాపల్లి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా
R29) షేక్ అమీన్‌భాషా తండ్రి కాశీం R/o పుచ్చలమెట్ల, దరిశి గ్రామం, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనరు, పిటిషన్ పరిహారం కోరుచూ మీపై పై కోర్టులో దివాలా దరఖాస్తు దాఖలు చేసినందున సదరు పిటిషన్ లో మీరు పై కోర్టు వారి ఎదుట తేదీ: 29-04-2024న హాజరై మీ ఆక్షేపణలు తెలియ పరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియ చేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా తేది: 29-04-2024 ఇట్లు
వేరేశి రమణారెడ్డి,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్:9441275441.

Before of the Hon'ble Deputy Registrar of Chits: Bapatla
ARC NO:12/2023

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd, Chirala Rep by its Branch Manager ... Disputant
And
THATHA SRINIVASULU & Others.. ...Opponents

Opponent No-1
THATHA. SRINIVASULU, S/O T. KOTESWARA RAO, A/A 50 YEARS, PROP:M/S SWETHA FASHIONS, PAPARAJU THOTA, CHIRALA POST & MANDAL, BAPATLA DISTRICT., R/O D.NO:4-157, VASAVI NAGAR COLONY, DEVANGAPURI, JANDRAPETA POST, CHIRALA MANDAL, BAPATLA DISTRICT.

పైనెంబర్ దావాలో Diputant కంపెనీ వారికి రావాలిసిన బాకీ రూ : 1,78,764/- కొరకు Dispute దాఖలు చేసివున్నారు. సదరు దావా లో 1వ Opponent అయిన మీరు మీ యొక్క హాజరు నిమిత్తం ది:06-05-2024వ తేదీన వాయిదా అయ్యావున్నది. పైదావాలో మీకు ఆక్షేపణలు వున్నయెడల ఆ రోజున అనగా ది:06-05-2024 వ మధ్యాహ్నం : 2:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, బాపట్ల వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడును.

The Deputy Registrar of Chits
District Registrar office Bapatla

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM Ground & First Floor, Sri. Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530020
M.A.145 / 2023 in O.A. No. 1077/2022

Between:
Canara Bank (Erstwhile Syndicate Bank), Markapur Branch, Prakasam Dist Rep by its Chief Manager . . . Applicant
And:
1). M/s Siri Exports rep by its Prop. Sri Chabolu Sriram Mohan
2).Sri. Chabolu Sriram Mohan
3).Sri.Rentachintala Madhusudana Sarma . . . Defendants
To:
D-1: M/s Siri Exports rep by its Prop. Sri. Chabotu Sriram Mohan D.No. 5-104-B, Block -4,Dist Koneti Street, Markapur-523316, Prakasam Dist.
D-2: Sri. Chabolu Sriram Mohan S/o Chennaiah D.No. 5-104-B, Block -4, Koneti Street, Markapur-523316 Prakasam Dist
D-3: Sri. Rentachintala Madhusudhana Sarma S/o Seshachala Subrahmanyam D.No. 5-104/B, Koneti Bazar, Near Sivalayam Markapur-523316, Prakasam Dist

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY THE RELIEF PRAYED FOR SHOULD NOT BE GRANTED

1. Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 (Copy enclosed) against you for the recovery of an amount of Rs. 28,21,310.49 Ps (Rupees Twenty Eight Lakhs Twenty one Thousand Three Hundred and Ten and Forty Nine Paise only) along with contractual rate of interest together with current and future interest and other relief's. You are hereby summons appear and file written statement before this Tribunal on 28-05-2024 at 10.30 a.m. to answer the claim.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
4. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Take notice that in case of default the application will be heard and determined in your absence.

Give under my hand and the seal of this Tribunal on this 26th day of March 2024
Signature of the Officer, Authorized to issuse Simmons Debt Recovery Tribunal, Visakhapatnam.

Before of the Hon'ble Deputy Registrar of Chits: Bapatla
ARC NO:11/2023

Between:
M/s Margadarsi Chit Fund Pvt Ltd, Chirala Rep by its Branch Manager ... Disputant
And
PANTHAGANI. JOSEPH & Others ....Opponents

Opponent No-1
PANTHAGANI. JOSEPH, S/O P. EFRAIEM, AGED 51 YEARS, W/AS CIVIL CONTRACTOR, 0/0 ROADS & BUILDINGS, WOOD NAGAR, CHIRALA POST & MANDAL, BAPATLA DISTRICT, R/O FLAT NO:201, SRI HARSHA TOWERS, WOOD NAGAR, CHIRALA POST & MANDAL, BAPATLA DISTRICT.

Opponent No-5
PANTHAGANI. KRISTINAA, W/O P. JOSEPH, AGED 43 YEARS, R/O FLAT NO:201, SRI HARSHA TOWERS, WOOD NAGAR, CHIRALA POST & MANDAL, BAPATLA DISTRICT.

పైనెంబర్ దావాలో Diputant కంపెనీ వారికి రావాలిసిన బాకీ రూ:4,10,790/-కొరకు Dispute దాఖలు చేసివున్నారు. సదరు దావాలో 1&5వ Opponents అయిన మీరు మీయొక్క హాజరు నిమిత్తంది:06-05-2024వ తేదీన వాయిదా అయ్యావున్నది. పైదావాలో మీకు ఆక్షేపణలు వున్నయెడల ఆరోజున అనగా 06-05-2024 మధ్యాహ్నం: 2:00 గంటలకు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, బాపట్ల వారి ఎదుటా హాజరై తెలియ పరచుకొనవలెను తిర్మానించబడును లేనియెడల మీపరోక్షమునందు విచారించి తీర్మానించ బడును.

The Deputy Registrar of Chits
District Registrar office Bapatla

వలస ఓట్ల కోసం పాట్లు

- ఇతర ప్రాంతాల్లో ఉన్నవారిని రప్పించేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఖర్చులతో పాటు ఓటుకు రూ.2 వేల నోటు



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలు ఓటర్లకు ఎలా గాలం వేయాలన్న అంశాలపై దృష్టి సారిస్తున్నాయి. ఎన్నికల్లో బయట ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీంతో దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను మభ్య పెట్టే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటికే వలస వెళ్లిన ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారనే విషయాలపై ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు. ఏయే ప్రాంతాల ఓటర్లు ఉన్నారు, వారిని ఎలా తమకు అనుకూలంగా మార్చుకోవచ్చు అనే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. వలస ఓటర్లపై ఏ నాయకుడి ప్రభావం ఉంటుందనే సమాచారాన్ని సేకరిస్తున్నారు. దూర ప్రాంతంలో ఉన్న వారిని ఎన్నికల రోజుకు ఇక్కడకు తీసుకువచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇందుకోసం ఆయా పార్టీల నాయకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వలస ఓటర్ల తీసుకొచ్చే బాధ్యత తమకు నమ్మకమైన వారికి అప్పగిస్తున్నారు.

వలస ఓటర్లపై ప్రత్యేక దృష్టి..

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో కలిపి ఈ ఏడాది 16,000 మంది ఓటర్లు నెల్లూరు, ఖమ్మం, గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, కర్నాటక ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వలస వెళ్ళారు. వారంతా ఇక్కడ వాతావరణం అనుకూలంగా మారి వ్యవసాయ పనులు ప్రారంభమైతే జులై మొదటివారంలో తిగిరి సొంతూర్లకు వస్తుంటారు. వీరితో పాటు ఉద్యోగ రీత్యా, వ్యాపార రీత్యా హైదరాబాదు, బెంగుళూరు నగరాల్లో కూడా మరో 4000 మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో జరుగనున్న ఎన్నికల్లో వలస ఓటర్ల ప్రభావం అధికంగా చూపనుండడంతో టిడిపి, వైసిపిలు వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. వారిని రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ప్రత్యేక రవాణా సౌకర్యాలు..

వలస వెళ్లిన ఓటర్లను రప్పించేందుకు నాయకులు ప్రత్యేకంగా రవాణా సౌకర్యాలను కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడెక్కడ ఎక్కువ మంది ఉంటున్నారన్న సమాచారాన్ని ముందుగానే సేకరించి వారికి అనుకూలంగా వాహనాలు సమకూర్చుతున్నారు. ముఖ్యంగా ఎక్కువ మంది ఒకే చోట నుంచి వచ్చే వారికోసం ఆయా పార్టీల నేతలు బస్సులను సమకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. ఒక్క ఓటరును కూడా జార విడువకుండా చూసుకునే బాధ్యతను అక్కడే ఉన్న కొందరు పార్టీ సానుభూతి పరులకు అప్పగిస్తున్నారు. వారే దగ్గరుండి అందరినీ ఒక చోటకు చేర్చి వాహనాల్లో వారి స్వగ్రామాలకు తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఇక్కడకు వచ్చి ఓటు వేసిన తర్వాత వారికి కావాల్సిన సౌకర్యాలను సమకూర్చే విధంగా చూసుకోవడం ఆయా పార్టీల నాయకులదే. అంతే కాకుండా ఓటుకు రూ.రెండు వేల నుంచి డిమాండ్‌ను బట్టి రూ. ఐదు వేలు ఇవ్వాల్సిందే. అలా అయితేనే వలస ఓటర్లు ఇక్కడకు వచ్చేందుకు అంగీకరించారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా వలస ఓటర్లను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆయా రాజకీయ పార్టీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

పదహారు కిలోమీటర్లు నడవాలి..

- ఓటేసేందుకు గిరిజనుల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎన్నికల సంఘం ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకోవాలని, నూరు శాతం ఓటింగ్ నమోదు కావాలని ఆకాంక్షిస్తోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. పోలింగ్ కేంద్రాలు సమీపంలో లేకపోవడం, మూడు నుంచి పది కిలోమీటర్ల మేర నడవాల్సి రావడంతో చెంచు గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజన గూడేల్లో ఈ పరిస్థితి నెలకొంది. 30 లోపు ఓట్లు ఉన్న గిరిజన గూడేనికి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. అంతకంటే ఎక్కువ ఓట్లు ఉన్న గూడేల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విశేషం. మావోల ప్రాబల్యం ఉండడంతో ఈ ప్రాంతాల్లో తొలుత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికీ అదే విధానం కొనసాగుతుండడంతో చాలా గూడేలకు పోలింగ్ కేంద్రాలు లేవు. మూడు కిమీ నుంచి పది కిమీ వరకు వెళ్లి వృద్ధులు, గర్భిణులు, వికలాంగులు, బాలింతలు ఓటు వేసేందుకు అవస్థలు పడుతున్నారు. కొండల్లో ఉన్న వారు నడవలేక ఓటుకు దూరమవుతున్నారు. రాజకీయ పార్టీల నాయకులు వాహనాలు నమకూర్చి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేసినా వాహనాలు కూడా కొంత మేర మాత్రమే వెళ్లగలుగుతున్నాయి. ఓటు వేసేందుకు నాయకుల వాహనాల్లో రావాల్సి రావడంతో స్వేచ్ఛగా తమ హక్కు వినియోగించుకోలేక పోతున్నామని మరికొంత మంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యర్రగొండపాలెం మండలంలో..

జిల్లాలోనే మొదటి పోలింగ్ కేంద్రమైన యర్రగొండపాలెం మండలంలోని పాలుట్లకు వెళ్లి ఓటు వేయాలంటే నెక్కంటి

పాలుట్లకు వెళ్లే రహదారి

గూడెం చెంచులు తొమ్మిది కిలోమీటర్లు నడవాలి. ఇష్టకామేశ్వరి చెంచుగూడెం చెంచులు 16 కిలోమీటర్లు నడవాలి. నారుతడికల చెంచు గూడెం చెంచులు ఎనిమిది కిమీ నడవాలి. పొన్నలబయలు గిరిజనులు ఆరు, గుట్టలచేను గూడేలకు చెందిన చెంచులు మూడు కిమీ నడవాలి.

– శాంతి నగర్ పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటు వేయాలంటే ఆరు కిమీ దూరంలో ఉన్న దద్దనాల చెంచు ఓటర్లు, నాలుగు కిమీ దూరంలో ఉన్న చెన్నుపాలెం చెంచులు కాలినడకన శాంతి నగర్ రావాల్సిందే.

– వెంకటాద్రిపాలెం పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు వేయడానికి మూడు కిమీ దూరంలో ఉన్న పునరావాస కాలనీ, రెండు కిమీ దూరంలో ఉన్న అంకమ్మగూడెం, హనుమంతుని చెంచు గూడెం, సంగం తాండాలకు చెందిన చెంచులు కాలిబాటన వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలి.

– వీరభద్రాపురం పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే పోతురాజుపెంట గూడెం గిరిజనులు రెండు కిమీ నడిచి రావాలి. బిల్లగొంది, గౌతమబుధ్ధుని కాలనీలకు చెందిన చెంచులు ఐదు కిలోమీటర్లు కాలి బాటన నడిచి వీరభద్రాపురం పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ఇదే పరిస్థితి పుల్లల చెరువు, పెద్దదోర్నాల మండలాల్లోని చెంచుగిరిజనులకు తప్పడం లేదు.

చెంచులంటే చులకన : చెవుల అంజయ్య,

నల్లమల గిరిజన చెంచు సంక్షేమ సంఘం అధ్యక్షులు

అవసరమైన చోట్ల అధికారులు ఇష్టానుసారంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. చెంచు గూడేల్లో ఏర్పాటు చేయకుండా గిరిజనులకు ఇబ్బంది పెట్టడం పద్ధతి కాదు. చెంచు గూడేల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి వంద శాతం పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆది నుంచి కోరుతున్నాం. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు.

గూడేల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

భూమని వెంకటేశం, సిపిఎం నాయకుడు

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న గూడేల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం గూడేల్లో పోలింగ్ కేంద్రాలు లేని కారణంగా ఓటు వేసేందుకు చెంచులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలినడకన ఐదు నుంచి 16 కిలోమీర్లు నడిచి వెళ్లి ఓటు వేయాల్సి వస్తోంది.

గాయపడిన బత్తుల పూర్ణచంద్రరావు

ఎక్స్‌ఎల్ వాహనాన్ని ఢీకొన్న ఆటో తల్లి,కుమారుడికి గాయాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఎక్స్‌ఎల్ వాహనాన్ని ఆటో డీకొన్న ఘటనలో తల్లి, కుమారుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని వెంగల్‌రెడ్డిపల్లె గ్రామం వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ప్రజాశక్తి గిద్దలూరు డివిజన్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న బత్తుల పూర్ణచందర్రావు నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం, వెల్లుపల్లె గ్రామంలో విధులు నిర్వహించుకొని ఎక్స్‌ఎల్‌పై వాహనంపై తన తల్లి మహాలక్ష్మమ్మతో కలిసి గిద్దలూరు వస్తున్నాడు. వెంగల్‌రెడ్డిపల్లె గ్రామం వద్దకు వచ్చే సరికి గిద్దలూరు నుంచి జయరాంపురం వెళ్తున్న ఆటో ఎక్స్‌ఎల్ వాహనాన్ని ఢీకొంది. దీంతో పూర్ణచంద్రరావు, మహాలక్ష్మమ్మ స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో అటుగా వస్తున్న వాహనదారులు ప్రమాదానిన గమనించి క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మృతిచెందిన సుబ్బలక్ష్మి

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన ఘటన యర్రగొండ పాలెం సమీపంలోని అనుకుంట వద్ద బుధవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన జంగా సుబ్బలక్ష్మి(42) మార్కాపురం నుంచి యర్రగొండపాలెం వస్తుంది. ఈ క్రమంలో రోడ్డు పక్కన వాహనం ఆపి బహిర్భూమికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో సుబ్బలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది.

అదుపు తప్పి ఆటో బోల్తా ఒకరు మృతి, ఏడుగురికి గాయాలు

ప్రజాశక్తి-కంభం రూరల్

ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటన కంభం మండలం ఎర్రబాలెం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రావులకొల్లు నాగయ్య(60) అనే వ్యక్తి మృతి చెందాడు. ఏడుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది.

రూ. 2.12 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులోని ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద రూ. 2,12, 680 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి.శ్రీరామ్ బుధవారం తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి నుంచి వాహనంలో చిలకలూరిపేటకు నగదు తరలిస్తున్నారు. చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాన్ని చేసి రూ.2,12,680 నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సార్వత్రిక సమరం

అనగాని నామినేషన్... భారీ ర్యాలీ

ప్రజాశక్తి - రేపల్లె

ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ తన నామినేషన్‌ను బుధవారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన టిడిపి కార్యకర్తలు, అభిమానులతో పట్టణ వీధులన్నీ పసుపు వర్ణం పరుచుకున్నాయి. రోడ్లపై బారులు తీరి అభిమానం చాటుకున్నారు. అనగానికి హ్యాట్రిక్ విజయం సాధించాలంటూ నినాదాలు చేశారు. టీడీపి, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి అనగాని సత్య ప్రసాద అట్టహాసంగా నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వచనాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సర్వమత ప్రార్థనల అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆయనకు మద్దతుగా తరలి వచ్చిన అశేష ప్రజానీకంతో పట్టణం పసుపు మయమైంది. టిడిపి కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్, రాజ్యలక్ష్మి థియేటర్ మీదుగా పద్మావతి సెంటర్, మున్సిపల్ ఆఫీస్ రోడ్డు, నెహ్రూ బొమ్మ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయంకు చేరుకుంది. అనంతరం ఆయన

ర్యాలీలో అభివాదం చేస్తున్న అనగాని సత్యప్రసాద్

మాట్లాడుతూ గత ఐదేళ్ల సైకో పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. పగలు, ప్రతీకారాలు, అణిచివేతలు, అరాచకం, అవినీతి, అక్రమ కేసులతో రాష్ట్రాన్ని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్వనాశనం చేశారని ఆరోపించారు. రాజధాని రైతుల కంటతడి, ఇసుక దొరకక నిర్మాణ కార్మికుల ఆకలి కష్టాలు, ఆక్రందనలు, అక్రమ కేసులు, బడుగు బలహీన వర్గాల హత్యలు, ఆవేదనలు, నాసిరకం మద్యం తాగి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాల రోధనలు, జగన్ మాఫియా చేతిలో బలైన ప్రజలు ఆవేదనతో విసుగు చెందారని అన్నారు. మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్ ఏకంగా ప్రభుత్వమే మద్యం వ్యాపారం చేస్తూ కోట్లు గడిచాడని ఆరోపించారు. రాష్ట్ర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అవినీతి పాలనను అంతమొందించేందుకే మూడు పార్టీలు ఒకే అజెండాతో కూటమిగా ఏర్పడ్డట్లు చెప్పారు. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టేందుకు పొత్తులు పెట్టుకున్నామని వివరించారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ప్రజాజీవితంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతామని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా కృష్ణ ప్రసాదరావు గెలిపించాలని కోరారు. నామినేషన్‌కు హాజరైన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి హేల షారోన్‌కు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ మమ్మనేని వెంకటసుబ్బయ్య, వేములపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ

బాపట్ల రూపురేఖలు మారుస్తా

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని టిడిపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మండలంలోని నరసాయపాలెం, కంకటపాలెం, మురుకొండపాడు గ్రామాల్లో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు సైతం సిమెంటు రోడ్లుగా మార్చేస్తానని అన్నారు. రైతులు పొలాలకు వెళ్లే డొంక లింకు రోడ్ల నిర్మాణం, అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు పూర్తి స్థాయిలో చేపడుతామని అన్నారు. అనేక ప్రాంతాల్లో శ్మశాన వాటికల సమస్యలను ప్రజలు ఎదుర్కొం టున్నారని అన్నారు. వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా టిడిపి సూపర్ సిక్స్ పథకాలను అందించనుందని అన్నారు. వృద్ధులకు నెలకు రూ.4వేలు పింఛన్‌తో పాటు రైతులకు యేడాదికి రూ.20వేలు అందించనున్నట్లు తెలిపారు. చదువుకునే పిల్లల కోసం, ఇంట్లో ప్రతి బిడ్డకూ యేడాదికి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, యేడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, పద్దెనిమిదేళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఆర్థిక సహాయం అందించ డానికి టిడిపి ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేసిందని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధికి సంకేతమైన సంకీర్ణాన్ని గెలిపించు కోవాలని కోరారు. ఎంఎల్ఎగా తనను ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ, టిడిపి సీనియర్ నాయకులు కామేపల్లి కృషిబాబు, టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరావు నామినేషన్

ప్రజాశక్తి - రేపల్లె

కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి మోపిదేవి శ్రీనివాసరావు నామినేషన్ బుధవారం దాఖలు చేశారు. ఎన్నికల అధికారి, ఆర్డిఓ హేలా షారోన్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపిని ఓడించేది కాంగ్రెస్ ఒక్కటేనని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే మతతత్వ బిజెపి, దనికి వత్తాసుగా నిలుస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి బలపడితే రాజ్యాంగాన్నే మార్చాలని చూస్తోందని అన్నారు. బిజెపి నిరంకుశ పాలన దీశగా దేశాన్ని తీసుకెళ్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈపాటికే ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడం, దేశద్రోహం పేరుతో నిర్బంధించడం చేస్తోందని అన్నారు. ప్రశ్నించేవారి గొంతులు నొక్కుతోందని అన్నారు. ఇండియా వేదికలో 27రాజకీయ పార్టీలు ఐక్యంగా పనిచేస్తున్నాయని అన్నారు. బిజెపిని

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాసరావు

తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. అందుకోసం ప్రజలందరూ కాంగ్రెస్‌కు మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్‌ను ఆదరించి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, కేసన రామకోటేశ్వరరావు, మోపిదేవి రఘువర్మ, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న గొట్టిపాటి రవికుమార్

గొట్టిపాటి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం టిడిపిని గెలిపించాలని కోరారు. అరాచక, మాఫియా వైసిపికి బుద్ధి చెప్పాలని కోరారు. ఆయనకు గ్రామంలో మహిళలు స్వాగతం పలికారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి అన్నా రాంబాబు

జగన్‌ను మరోసారి గెలిపించుకుందాం

ప్రజాశక్తి - పొదిలి

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాల్సిన బాధ్యత ఉందని వైసిపి మార్కాపురం అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలో అక్కచెరువు, తుమ్మకుంట, జువ్వలేరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు, సంక్షేమానికి పెద్దపీట వేసేందుకు ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మార్కాపురం ఎంఎల్ఎగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు చేరెడ్డి లక్ష్మీదేవి, అంబవరపు తిరుపతిరెడ్డి, శనగల సుధాకరరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు దుగ్గపూడి శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు బుసిరెడ్డి కొండారెడ్డి, కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, అంబవరపు నారాయణరెడ్డి, శనగల వెంకటేశ్వరరెడ్డి, చేరెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైసిపి పాలనలో వ్యవసాయ సంక్షోభం

- అన్నదాతల సంక్షేమమే తమ లక్ష్యమన్న ఏలూరి
- రాష్ట్ర అభివృద్ధికి టిడిపితో కలసి రావాలని పిలుపు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఆంధ్రప్రదేశ్ అంటే అన్న పూర్ణ అన్న గుర్తింపు ఉండేదని, వైసిపి పాలనలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. ఇంకొల్లు మండలం పావులూరు, యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసారని ఆరోపించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వ్యవస్థలతో పాటు వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేశారని అన్నారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా తామ కూటమి పని చేస్తుందని అన్నారు. రైతులకు చంద్రబాబు పాలనలో స్వర్ణ యుగంగా ఉందని, నేడు వైసిపి పరిపాలనలో అన్నదాతలు అప్పుల పాలయ్యారని అన్నారు. ఇసుక, మట్టి, మద్యం, మైన్, ల్యాండ్ మాఫియా యథేచ్ఛగా వైసిపి నేతలు పాల్పడ్డారని ఆరోపించారు. వీటన్నిటిని అరికట్టేందుకు, సంక్షేమం, అభివృద్ధి అందించడానికి రాష్ట్రంలో చంద్రబాబు అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం టిడిపిలో చేరిన వారికి టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

యద్దనపూడి : మండలంలోని యనమదల, అనంతవరం, సూరవరపుపల్లి గ్రామాల్లో స్థానిక ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరైన ఆయనకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతకు ఉపాధి దొరకాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రావిపాటి సీతయ్య, కె నాగేశ్వరరావు, గుదే తారక, సింగు చంద్రం, కోయ సతీష్, శరత్, శ్రీరామ్ మూర్తి, శ్రీను, సుబ్బారావు, వంశీ, రాజశేఖర్, పి బాజీ, అజయ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నాయకులతో ఆనందబాబు

ఆనందబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేమూరు, కొల్లూరు

కొల్లూరు మండలం ఈపూర్ గ్రామానికి చెందిన 10 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి నక్క ఆనందబాబు సమక్షంలో టిడిపిలో బుధవారం చేరారు. వీరికి ఆయన టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎననికల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకునేందుకు తామంతా కృషి చేస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. దీంతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలన టిడిపితోనే కొనసాగుతుందనే దృక్పథంతో టిడిపిలో చేరినట్లు వారు పేర్కొన్నారు. టిడిపి గెలుపుకు ఐక్యంగా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఊసా రాజేష్, టిడిపి మండల అధ్యక్షులు ఎం మురళీకృష్ణ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం

ఆదరిస్తే కనిగిరిని అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి
- భారీ ర్యాలీగా తరలి వెళ్లి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి -కనిగిరి

తనను ఆదరిస్తే కనిగిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి తెలిపారు. కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయంలో సుబ్బారెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఒంగోలు బస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియా వేదికలో భాగస్వాములైన సిపిఎం, కాంగ్రెస్ పార్టీ, ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం సుబ్బారెడ్డి ఇండియా వేదిక విజయం సాధిస్తేనే దేశం అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మోడీ పాలనలో ప్రజలు ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ఇండియా వేదిక తప్పక విజయం సాధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వైసిపి, టిడిపి పార్టీలు సైతం రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వానికి మద్దతు తెలపడం దారుణమన్నారు. ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి కుమారులు రాఘవరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వర రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, ఆల్గోజి మస్తాన్, రంగనాయకులు, షేక్ మౌలాలి, సుభాని, చిట్టిబాబు ఎన్.అంకయ్య, హజరత్, బలసాని కోటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు, నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, కె.మాల్యాద్రి, ఎస్‌కె.బషీరా, ప్రసన్న, నరేంద్ర, కాశయ్య, యు. పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నామినేషన్

ప్రజాశక్తి -కనిగిరి

టిడిపి కనిగిరి నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం నామినేషన్లు దాఖలు చేశారు. తొలుత స్థానిక కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలోశ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, ఒంగోలు బస్టాండ్‌లోని మసీదు, పామూరు బస్టాండ్ సెంటర్‌లోని చర్చి, శంఖవరం ఆంజనేయస్వామి, కొత్తూరు అభయాంజనేయ స్వామి దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి డాక్టర్ ఉగ్ర ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అమరావతి గ్రౌండ్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం తన తల్లి ముక్కు రత్తమ్మ వద్ద ఆశీర్వాదం తీసుకుని ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ర్యాలీ సందర్భంగా మహిళలు ,శ్రేణులు, అభిమానులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. పామూరు బస్టాండ్ సెంటర్ కూడలిలో భారీ గజమాల వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉగ్రనరసింహారెడ్డి కుమార్తె ఊహా శ్రీ ప్రసంగం ఆకట్టుకుంది. అనంతరం చెప్పుల బజారు మీదుగా బసవయ్య సెంటర్, సుగునవతమ్మ సెంటర్, వైఎస్ఆర్ రోడ్డు మీదుగా ర్యాలీ కొనసాగింది. సుగుణావతమ్మ సెంటర్ లో టిడిపి నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఉగ్రనరసింహారెడ్డి తరపున ఆయన కుమార్తె ఉహశ్రీ, కుమారుడు జయసింహారెడ్డి నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఒక్క సందేశం తో కనిగిరి ప్రజలు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చి చూపిన ఆదరణ ప్రేమ తో తన జన్మ ధన్యమైందన్నారు. తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, కుందూరు తిరుపతిరెడ్డి, శ్యామల కాశిరెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, మాలకొండయ్య, తిరుపాలు, షేక్ అహ్మద్, గుడిపాటి ఖాదర్, చిలకపాటి లక్ష్మయ్య, వాసుదేవరావు, పాలూరి సత్యం, ఆర్‌వి.నారాయణ, కనిగిరి మనోహర్‌రావు, రవికుమార్, చెరుకూరి నరసింహారావు, గుదే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఉగ్ర కుటుంబ సభ్యులు

వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-దర్శి

కురిచేడు మండలం పడమర వీరాయపాలెం చెందిన 25 కుటుంబాల వారు బుధవారం వైసిపిలో చేరారు. వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెల నరసింహారావు, మేకల వెంకటేశ్వర్లు, మల్లెల శ్రీను, చౌడయ్య, కాసులు ప్రసాదు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి

పేదల సంక్షేమమే ధ్యేయం

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

దొనకొండ : మండల పరిధిలోని గంగాదేవిపల్లె పంచాయతీలో మన శివన్న, మన దొనకొండ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి దర్శి నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి గంగాదేవిపల్లి పంచాయతీ పరిధిలోని దొండపాడు, పెద్దగుడిపాడు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. అనంతరం గంగాదేవిపల్లెలో గడపగడపకూ తిరిగి తన గెలుపుకు కషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి మండల మాజీ కన్వీనర్ కాకల కష్ణారెడ్డి, ఎంపిపి ఉషా మురళి, నాయకులు భక్తుల సుబ్బయ్య, వెంకటశ్రీకాంత్‌రెడ్డి, వైసిపి ఇన్‌ఛార్జి రమణారెడ్డి, సర్పంచులు, ఎంపిపిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు కృషి : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

దర్శి పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు కషి చేస్తానని టిడిపి దర్శి నియోజక అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం వాకర్స్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆమె వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే దర్శి పట్టణంతోపాటు నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, సాగునీరు, డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కారక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

మంత్రి మేరుగ నామినేషన్

వైసిపి శ్రేణుల భారీ ర్యాలీ

ప్రజాశక్తి-చీమకుర్తి

వైసిపి నంతనూలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి మేరుగ బుధవారం నాగార్జున నామినేషన్ దాఖలు చేశారు. తొలుత బూచేపల్లి కల్యాణ మండపం సెంటర్ నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి రిట్నరింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు ,సంత నూతలపాడు వైసిపి నాయకుడు దుంపాచెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు డాక్టర్ దద్దాల నామినేషన్

ప్రజాశక్తి- కనిగిరి

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ గురువారం నామినేషన్ దాఖలు చేయ నున్నారు. నామినేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిం చేందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు ,విస్తత ఏర్పాటు చేశారు. ఈ పాటికే నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల్లో తిరిగి ప్రచారం నిర్వహించారు. దద్దాల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వేలాది మందితో కలిసి దద్దాల నారాయణ యాదవ్ ర్యాలీగా వెళ్లి ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేయనున్నారు.

మాట్లాడుతున్న మంత్రి సురేష్

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. మర్రిపూడి మండలం జువ్విగుంట గ్రామంలో మాట -మంత్రి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీ వాసులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైసిపితోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ఆంధ్రప్రదేశ్ అన్ని రకాలుగా అభివద్ధి చెందుతుందన్నారు. జగనన్నను సిఎం చేసుకునేందుకు తనను కొండపి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి అసెంబ్లీ స్థానానికి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. టిడిపి తరపున డోలా రాజేశ్వరి ,సమాజ్‌వాదిపార్టీ తరపున వంగేపురం కాశిరాజు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా మామిడి మాల్యాద్రి, జమ్ముల్లమూడి పోలయ్య నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్ఒ తెలిపారు.



టిడిపిలో చేరిన వారితో బిఎన్. విజయకుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడులో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్.విజయకుమార్ బుధవారం ప్రారంబించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకట శేషయ్య , సొసైటీ చైర్మన్ మారెళ్ల కిరణ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొణకల పున్నారావు, ఎస్సి కాలనీ వాసులు టిడిపిలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓమ్మెవరం గ్రామంలో కొమ్మాలపాటి రాముడు, అల్లంనేని శ్రీరామ్మూర్తి, వెంకటేశ్వర్లు పిన్నక ఆంజనేయులు ఆధ్వర్యంలో 10 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలు వైసిపి పాలనలో విసిగి పోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపిని ఎన్నికల్లో ఓడించాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలు సమ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి , టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ కుమార్ , క్లస్టర్ ఇన్‌ఛార్జి గుమ్మడి సాయి బాబా, నాయకులు కాకర్ల లక్ష్మి వరప్రసాద్ , షేక్ ఖాజావలి, ఆళ్ళ నాగార్జున , కొమ్మాలపాటి సురేష్, జనసేన ఉపాధ్యక్షుడు దనుష్ , సాయి చరణ్, ఒమ్మెవరం సర్పంచి పాలపర్తి బాలకోటి పాల్గొన్నారు.

మద్దిపాడులో...

మద్దిపాడు : టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. మద్దిపాడు మాజీ ఎంపిపి అప్పల కుమార్ స్వామి, పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన నర్రా సురేష్ , వార్డు నెంబర్లు చందులూరి ఆంజనేయులు, కర్ణ హరిబాబు, బూరెపల్లి గ్రామానికి చెందిన కురిచేటి శ్రీనివాసరావు, కురిచేటి బ్రహ్మయ్య, శ్రీను, శ్రీకాంత్, రాము, యలమంద పార్టీలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, నాయకులు నల్లూరి రామచంద్రయ్య, కమ్మలపాటి సుబ్బారావు, నల్లూరి సంజీవరావు, నల్లూరి వెంకటరావు పాల్గొన్నారు.

శింగరాయకొండలో...

శింగరాయకొండ : శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం మాజీ ఎంపిటిసి తుమ్మపూడి వరలక్ష్మమ్మ తనయుడు తుమ్మపూడి సుధాకర్‌రావు బుధవారం వైసిపిలో చేరాడు. టిడిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాయిరెడ్డి, మురళీ, కానాల బాలాజీ, నూతలపాటి కష్ణచైతన్య, గొల్లపోతు నాగరాజు, వేల్పుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో...

వెలిగండ్ల: మండల పరిధిలోని మరపుగుంట్ల గ్రామ సర్పంచి ఎడ్ల రాజేశ్వరి తండ్రి కొండారెడ్డి టిడిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలోకి చేరారు.ఉగ్ర నరసింహ రెడ్డి ఆయనికి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అదే విధంగా కె.అగ్రహారం గ్రామానికి చెందిన చెంచిరెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, నాయకులు ఒంగోలు శ్రీనివాసులు, ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కర్నాటి భాస్కర్ రెడ్డి, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి కేలం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు సహకరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-దర్శి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. తాళ్లూరు మండలం శివరామపురం, దర్శి మండలం తూర్పు వీరాయిపాలెం, రాజంపల్లి గ్రామాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణపై అవగాహన సదస్సులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎలాంటి ముఠా కక్షలు, వ్యక్తిగతంగా, పార్టీల పరంగాకక్షలు పెంచుకోకుండా పోలీస్

మాట్లాడుతున్న ఎస్‌పి

యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు రాలేని వారికి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో మద్యం, డబ్బులు, గిప్టులు పంచరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి టి.అశోక్‌వర్ధన్‌రెడ్డి, సిఐ సమీవుల్లా, ఎస్‌ఐ రమణయ్య, సుమన్, ఎంపిడిఒలు హనుమంత రావు, యుగకీర్తి, తహశీల్దారు సుజాత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిద్దా ఆధ్వర్యంలో 'శాంతి కల్యాణం'

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక శ్రీహరిహరక్షేత్రంలో హరిహరుల శాంతి కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీహరిహరక్షేత్రం 18వ వార్షికోత్సవ వేడుకలు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. శాంతి కల్యాణంతో వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి. రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతుల ఆధ్వర్యంలో విశాఖ శారదా పీఠం వేదపండితులు బికె. దీక్షితులు పర్యవేక్షణలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బమ్మ ట్రస్టు సభ్యులు శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు,శిద్దా సాయిబాబు,శిద్దా పెదబాబు దంపతులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న శిద్దా దంపతులు

పిసిపల్లిలో రాజీమానా పత్రాలు చూపుతున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండల పరిధిలోని 21 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 70 మంది వాలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపిడిఒ శంకరరావుకు అందజేశారు.

పిసిపల్లిలో.

పిసిపల్లి : మండల పరిధిలోని వెంగాళాయపల్లి సచివాలయ పరిధిలోని వాలంటీర్లు బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. శీలం మాధవి, గుడిపూడి నిర్మల, బరిగే నవ్యత, నీలం సూరిబాబు, భోగ్యం మనీషా తదితరులు రాజీనామా చేశారు.

విద్యార్థులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక అద్దంకి రోడ్‌లోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి రెండో విడత కౌన్సిలింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ జయ, ప్రిన్సిపల్ మాధవరావు, లయన్స్ క్లబ్ దర్శి స్నేహ ప్రెసిడెంట్ తమ్మవరపు ఫణిబాబు, సెక్రెటరీ పానుగంటి సత్యనారాయణగుప్త, అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్శిరెడ్డి, డి.రమేష్, పాపిరెడ్డి కష్ణారెడ్డి, గోవిందారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని శ్రీ వివేకానంద హైస్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి.హరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రుల ప్రభావం ఉంటుందన్నారు. విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రతి విషయంలో అవగాహనతో ముందుకు పోతే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. పాఠశాల కరస్పాండెంట్ కె.మాల్యాద్రి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో తమ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు, విశ్రాంత ఎంఇఒ కోటపాటి నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బి. హరిబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

మంత్రి సురేష్‌కు అండగా నిలవాలి

ఎమ్మెల్సీ పోతుల సునీత

ప్రజాశక్తి-శింగరాయకొండ

వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్సీ పోతుల సునీత తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొండపి నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే ఆదిమూలపు సురేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తన్నీరు ధర్మరాజు, యనమల మాధవి, ఎస్‌కె.సలీంబాషా, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాకల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివిఎస్ ప్రసాద్ తెలిపారు. మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 76 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 80 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన తెలిపారు. గొల్లపోతు గాయత్రి 554, పసుమర్తి మేఘన 516, కొక్కిలిగడ్డ దీక్షిత 509 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ పాఠశాలకు మంచి పేరుతీసుకు రావడం గర్వంగా ఉందన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వవిద్యార్థుల అసోయేసిన్ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

గాయత్రి

.మేఘన

దీక్షిత

తుది దశకు నామినేషన్ల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేశారు. దీంతో ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

ఒంగోలు పార్లమెంట్‌కి 8 నామినేషన్లు

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి బుధవారం 8 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులు దేవిరెడ్డి బాలాంజనేయులు, కటమల వెంకటేశ్వర్లు, తెలుగు రాజ్యాధికార సమితి అభ్యర్థి షేక్ జిలానీ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బడుగు నరసింగారావు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థి కనింటి పవన్ కళ్యాణ్, స్వతంత్ర అభ్యర్థి కటారపు రాజు, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి ఒర్సు వీణ, స్వతంత్ర అభ్యర్థి జివి మోహన్ గౌడ్ వారి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎఎస్ దినేష్ కుమార్‌కు అందజేశారు.

అసెంబ్లీలకు 67నామినేషన్లు దాఖలు

జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాలకు 67 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గానికి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తేళ్ళ హెబ్సిరాణి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల అజితారావు, స్వతంత్ర అభ్యర్థి మంగమూరి శ్రీనివాసులు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి ముటుకూరి కృష్ణయ్య వారి నామినేషన్లను దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, టిడిపి అభ్యర్థులు గూడూరి ఎరిక్షన్ బాబు, కోలా శశి ప్రీతం నామినేషన్లు వేశారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్, స్వతంత్ర అభ్యర్థి పుల్లలచెరువు సత్యనారాయణ, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి అరిగెల శ్రీనివాసులు వారి నామినేషన్లను దాఖలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కుంచాల కోటేశ్వరరావు, వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థి తెనాలి రవిబాబు నామినేషన్లను వేశారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి వైసిపి అభ్యర్థి మేరుగు నాగార్జున, టిడిపి అభ్యర్థులు బిఎన్ విజయకుమార్, బొమ్మాజీ అనిల్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రగాల శంకరయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్ రాజ్ నామినేషన్లను దాఖలు చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, స్వతంత్ర అభ్యర్థి షేక్ హుస్సేన్ బీ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బిళ్ళా బ్రహ్మనాయుడు, జై మహాభారత్ పార్టీ అభ్యర్థి సింగమనేని శ్రీకాంత్, స్వతంత్ర అభ్యర్థి పటాపంజుల శ్రీనివాసరావు, ఇండియా ప్రజా బంధు పార్టీ వెంకటేశన్ బాబురావు, స్వతంత్ర అభ్యర్థి అక్కరాజు నిర్మల్ వారి నామినేషన్లు దాఖలు చేశారు. కొండపి అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి జమ్ములమూడి పోలయ్య, సమాజ్ వాది పార్టీ అభ్యర్థి వంగిపురం కాశిరాజు, స్వతంత్ర అభ్యర్థి మామిడి మాల్యాద్రి, టిడిపి అభ్యర్థి డోలా రాజేశ్వరి నామినేషన్లను దాఖలు చేశారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు సయ్యద్ అబ్దుల్ రవూఫ్, పొట్లూరి ఇమ్మానియేల్ పఠాన్ సుభానీ, వైసిపి అభ్యర్థులు అన్నా దుర్గా కుమారి, అన్నా వెంకట రాంబాబు, టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యర్థి సయ్యద్ ఇస్మాయిల్, స్వతంత్ర అభ్యర్థులు దేవిరెడ్డి హనుమారెడ్డి, గాయం వెంకట రెడ్డి విసికె పరిశీల అభ్యర్థి నూతలపాటి రాజు, జై భీంరావు భారత్ పార్టీ అభ్యర్థి దాట్రాజుపల్లి చంద్రశేఖర్, స్వతంత్ర అభ్యర్థి పావులూరి భాను ప్రసాద్ వారి నామినేషన్లను దాఖలు చేశారు. గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఇడఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పగడాల పెద్ద రంగస్వామి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యర్థి షేక్ మహబూబ్ బాషా, స్వతంత్ర అభ్యర్థి వరికుంట్ల ప్రసాద్, టిడిపి అభ్యర్థులు ముత్తుముల అశోక్ రెడ్డి, ముత్తుముల పుష్పలీల, స్వతంత్ర అభ్యర్థులు పిడతల వెంకట రమేష్ కుమార్ రెడ్డి, బొంత రంగారెడ్డి, వీరారెడ్డి ఉషారాణి, కొప్పుల నర్సింహులు, జై భీంరావ్ భారత్ అభ్యర్థి దాసరి బాబూరావు, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి ఇసుకల జయరాజు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జన్వత్ రాఘూర్ నాయక్, వైసిపి అభ్యర్థి కందుకూరు కల్పన వారి నామినేషన్లు దాఖలు చేశారు. కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి షేక్ మస్తాన్ వలీ, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి పాదపూడి ప్రభుదాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవరపల్లి సుబ్బారెడ్డి, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యర్థి షేక్ అల్లాభక్షు, స్వతంత్ర అభ్యర్థి షేక్ సుభాహాన్, వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ, దద్దాల మంజు భార్గవి, స్వతంత్ర అభ్యర్థి దొరడ్ల రాజారావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి పందిటి అల్లూరయ్య నామినేషన్లను దాఖలు చేశారు.

జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రాక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాకు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన పరిమళ సింగ్, కాజన్‌సింగ్‌లు బుధవారం బాపట్ల జిల్లాకు వచ్చారు. బాపట్లకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ జిల్లా లోని చీరాల ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, ముందస్తు సిద్ధపాటు, ప్రణాళికలపై ఎన్నికల పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలు చర్చించారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లాలో తీసుకుంటున్న చర్యలపై పరిశీలకులకు నివేదికలు అందించారు. పోలింగ్ స్టేషన్ ల వద్ద కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీలతో ఎన్నికల పరిశీలకులు మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తీరుపై చర్చించారు.

పరిమళ సింగ్, కాజన్ సింగ్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్‌జిందాల్

జావిద్ అన్వర్‌కు బి-ఫారం ఇస్తున్న ఈదా సుధాకర్‌రెడ్డి

కాంగ్రెస్ మార్కాపురం అభ్యర్థిగా అన్వర్

ప్రజాశక్తి-మార్కాపురం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సయ్యద్ జావిద్ అన్వర్ ఎట్టకేలకు ఎంపికయ్యారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి చేతుల మీదుగా ఆయన బీ ఫారం బుధవారం అందుకున్నారు. కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థిగా మొదట ఎస్‌కె సైదాను ఆ పార్టీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. ఆకస్మికంగా సైదాను పక్కనపెట్టి.. జావిద్ అన్వర్‌కు బి-ఫారం కేటాయించింది.

కాంగ్రెస్ గిద్దలూరు అభ్యర్థి పగడాల నామినేషన్

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పగడాల పెద్ద రంగస్వామి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి నాగజ్యోతికి ఆయన తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయన వెంట సిపిఎం నాయకులు టి ఆవులయ్య ఉన్నారు.

నామినేషన్ వేస్తున్న పగడాల పెద్ద రంగస్వామి

శంకుస్థాపన సరే..నిర్మాణం ఎప్పుడో.?

- అడుగు ముందుకు కదలని వరికపూడి శెల ప్రాజెక్టు పనులు
- ప్రాజెక్టు నిర్మాణంపై నీలి నీడలు
- రైతన్నల కష్టాలు తీరేదెప్పుడో.?

వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మించేది ఇక్కడే..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం, పుల్లలచెరువు

ఓట్ల కోసం పాలకులు ఎన్ని విన్యాసాలైనా చేస్తారు.. అదే క్రమంలో గత ఏడాది నవంబర్ 15వ తేదిన పల్నాడు, ప్రకాశం జిల్లాలోని 24,900 ఎకరాలకు సాగునీరు, పలు గ్రామాలకు తాగునీరు అందించే వరికపూడి శెల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే నిధులు వెంటనే మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. శంకుస్థాపన చేసి ఆరు నెలలు కావస్తున్నా కనీసం టెండర్లు సైతం పిలవలేదు.

వరికపూడి శెల ప్రాజెక్టు చరిత్ర ఇదీ..

నాగార్జునసాగర్ నిర్మాణంతో ప్రకృతి సిద్ధంగా ముఖం చాటేసిన వర్షాలు, ఎడాపెడా తవ్విన వ్యవసాయ బోర్లతో అడుగంటిన భూగర్భజలాలు. ఇవీ ప్రకాశం, గుంటూరు జిల్లాల రైతన్నలను పడరాని పాట్లకు గురి చేస్తున్న పరిస్థితులు. వీటిని అధిగమించేందుకు 1952 నుంచి సాగుతున్న రైతు సంఘాల నాయకుల ఆందోళనల నేపథ్యంలో ఏకంగా ఇద్దరు ముఖ్యమంత్రులు తమ తమ పదవీకాలంలో ఓ ఎత్తిపోతల పథకానికి శిలాఫలకాలు వేశారు. అయితే అటవీశాఖ అనుమతులు నిధుల కేటాయింపులో జాప్యం వెరసి దాని నిర్మాణాన్ని వెక్కిరించాయి. సాగు నీటి కష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ మేరకు ఆ ప్రాజెక్టు ఆవస్యకథ 2018లో మరోమారు తెర మీదకు వచ్చింది. అదే వరికపూడిశెల (దొమ్మర్లగొంది) ప్రాజెక్టు. ఇది కార్యరూపం దాలిస్తే ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని ఐదు మండలాల్లో 55 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రావడమే కాకుండా కర్షకుల కష్టాలు గట్టెక్కుతాయి. పుల్లలచెరువు మండలంలో 11 చెరువులు 3800 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుంది. ప్రాజెక్టు నిర్మాణం చేయాలంటూ 2018 డిసెంబర్ 9వ తేదిన రైతుల సంఘాల నాయకులు ఆధ్వర్యంలో పుల్లలచెరువులో సభను నిర్వహించి ప్రాజెక్టు ఆవస్యకథను వివరించారు. అప్పట్లో ప్రభుత్వం మారడంతో పాటు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో తిరిగి రైతన్నలకు కొత్త ఆశలు చిగురించాయి. ప్రభుత్వం కూడా ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చింది. ఎట్టకేలకు గత ఏడాది నవంబర్ 15వ తేదిన ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినా నేటికీ పనులు ప్రారంభించలేదు.

ఐదు మండలాలకు వరమే..

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంతో పాటు గుంటూరు జిల్లా వెల్దుర్తి, దుర్గి, కారంపుడి, బొల్లాపల్లి మండలానికి వరికపూడిశెల ద్వారా సాగు నీటిని అందించాలనేది ప్రతిపాదన. గుంటూరు జిల్లా వెల్దుర్తి మండలం జెండాపెంట తండా సమీపంలోని కృష్ణానది నుంచి వజ్రాలపాడు చెరువుకు నీటిని తరలించి అక్కడ నుంచి ఆయా మండలాల పరిధిలోని 55 వేల ఎకరాలకు సాగునీటిని అందించాలనేది ప్రణాళిక. దాని ప్రకారం చెరువులు ముందుగా నింపి వాటి ద్వారా పొలాలకు నీటిని పారించాలి. అయితే ప్రస్తుతం వర్షాభావం నెలకొనడం, బోర్లు వట్టిపోవడంతో పంటలు నిలువున ఎండిపోతుండగా రైతుల కళ్లల్లో వరికపూడిశెల కోసం ఎదురుచూపులు కనిపిస్తున్నాయి. తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా 2008లో ఇదే మండలంలోని గంగలకుంట వద్ద శిలాఫలకం వేశారు. ముక్కలు ముక్కలుగా పనులు చేస్తే భారీ వ్యయమవుతుందని అధికారులు నివేదిక ఇవ్వడంతో పథకం ఊసే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో జలసిరికి హారతి ఇచ్చేందుకు, అనుపు-కొప్పునూరు ఎత్తిపోతల పథకాల ప్రారంభానికి 2017 సెప్టెంబరు 14న నాగార్జున సాగర్‌కు వచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు అప్పట్లో వరికపూడిశెలను అమలు చేస్తామని ప్రకటించడం, రాష్ట్ర జలవనరుల శాఖ, నీటి పారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ) సంయుక్త సర్వే చేస్తుండడంతో కర్షకుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అయితే అటవీ ప్రాంతంలో పైపులైను వేయాల్సి వుండగా అనుమతులు సైతం వచ్చాయి.

భారీగా పెరుగుతున్న వ్యయం..

జలవనరుల శాఖ, ఐడీసీ అధికారులు క్షేత్రస్థాయిలో సేకరించిన గణాంకాల ప్రకారం రూ.1250 కోట్లు కావాలని ప్రాథమిక అంచనా వేయగా 55 వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యాన్ని 24,900 ఎకరాలకు తొలి దశలో నిరందించాలనే లక్ష్యంతో రూ. 340.26 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించాలని జగన్ ప్రభుత్వం సంకల్పించింది. శంకుస్థాపన అయితే చేశారు తప్ప చిల్లిగవ్వ కూడా నిధులు మంజూరు చేయలేదు.

బోర్లకు రూ.కోట్ల వ్యయం..

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో 18 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుంది. ఐతే దీని సమీప ప్రాంతాల్లో ఆశించిన వర్షపాతం ఉండదని అప్పట్లో నిపుణులు తేల్చి చెప్పారు. దీనిని అధిగమించేందుకు ప్రాజెక్టు ఎగువ ఎత్తిపోతల పథకాల ఏర్పాటే శరణ్యమని ఖోస్లా కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. దీని ఆధారంగా వరికపూడిశెల అనివార్యమని గుర్తించినా నిర్లక్ష్యం చేశారనేది రైతుల ఆరోపణ. ఫలితంగా 800-1000 అడుగుల లోతుకు బోర్లు వేసినా భూగర్భజలాలు బయటకు రాని పరిస్థితి నెలకొంది. ఒక్క పుల్లలచెరువు మండలంలోనే గత అయిదేళ్లలో ఇందుకు రూ.100 కోట్ల వరకు వెచ్చించి ఉంటారని అంచనా.

కరువుకు సరైన పరిష్కారం

బొజ్జా వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి, పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలో సాగునీటి సమస్య ఎలా ఉన్నా గుక్కెడు తాగునీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తే మండలంలో తాగునీటితో పాటు చెరువు ఆయకట్టు భూములకు సాగునీరు అందుతుంది. కరువుకు సరైన పరిష్కారం దొరుకుతుంది.

ప్రాజెక్టును వెంటనే నిర్మించాలి

పయ్యావుల ప్రసాద్, టిడిపి మండల కార్యదర్శి, పుల్లలచెరువు

వరికపూడిశెల ప్రాజెక్టును ఎన్నికల హామీగా కాకుండా యుద్ధ ప్రాతిపదికంగా నిర్మించాలి. టిడిపి అధికారంలోకి రాగానే వరికపూడిశెల ప్రాజెక్టును నిర్మిస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-చీరాల

గ్రూప్-2 అభ్యర్థులు పట్టుదలతో చదివితే ఉత్తమ ఫలితాలు పొందటంతో పాటు లక్ష్య సాధనలో విజయం సాధిస్తారని శాసన మండల సభ్యులు కే.ఎస్ లక్ష్మణరావు అన్నారు. పట్టణం లోని స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో గ్రూప్ 2 అభ్యర్థులకు మెయిన్స్ శిక్షణ తరగతులు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడారు. అభ్యర్థులకు సిలబస్ పట్ల సరైన అవగాహనతో ఈ మూడు నెలలు సాధన చేస్తే లక్ష్యాన్ని చేరుకోవడం సులువే అని అన్నారు. ఈ చీరాల ప్రాంతంలో గ్రూప్ 2 అభ్యర్థుల ప్రయోజనం కొరకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గ్రూప్ 2 మెయిన్స్ సిలబస్ మరియు ముఖ్యమైన పుస్తకాలను గురించి తెలియ జేశారు. పోస్టులు తక్కువ వున్నాయని నిరాశ చెందకుండా వున్న వాటిలో పోస్టు సాధించడం కోసం వున్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బి. శ్యాంసుందర్ రాజు, డాక్టర్ ఐ. బాబురావు కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగర్, నిర్వాహకులు పి. జయశీలరావు, జి. పుష్పరాజ్, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్‌దాస్, సిఐటియు నాయకులు ఎన్. బాబురావు, బి. హరిప్రసాద్ పాల్గొన్నారు.

అరాచక పాలనకు రోజులు పోయాయి..

వైసిపి చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

కరణం వెంకటేష్ నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ

చీరాలలో అరాచక పాలనకు రోజులు పోయాయని నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం వెంకటేష్ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. మండలంలోని రామ కృష్ణాపురం పంచాయతీ పార్టీ కార్యాలయం నుండి కేరళ వాయిద్య బందాల డప్పు చప్పుళ్ళతో నామినేషన్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో వెంకటేష్ సతీమణి గీత, కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పర్చూరు ఇన్‌ఛార్జి యడం బాలాజీ, మాజీ ఎంపీ చిమట సాంబుతో కలిసి వెంకటేష్ ర్యాలీగా క్యాంపు కార్యాలయం నుండి చీరాల గడియారం స్తంభం సెంటర్ వరకు నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్కు చేరుకున్న ర్యాలీలో వైసీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ మాట్లాడారు. ఉద్యమాలకు పురిటిగడ్డ చీరాల అని, అయితే నమ్మి వైసీపీ పర్చూరు బాధ్యతలు అప్పగించి పార్టీని బలోపేతం చేయమంటే వైసీపీకి ద్రోహం చేసిన వ్యక్తిని చీరాల ప్రజలు ఓడించి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. గతంలో 2019లో జరిగిన ఎన్నికల్లో ఏ విధంగా అయితే తన తండ్రి కరణం బలరామకృష్ణమూర్తిని అత్యధిక మెజారిటీతో ఆదరించారో అదేవిధంగా నేడు వైసిపి అభ్యర్థిగా ఉన్న తనను అధిక మెజారిటీతో నియోజకవర్గంలో గెలిపించాలని కోరారు. ఇది కరణం వెంకటేష్ నామినేషన్ కాదు అని చీరాల ప్రజల నామినేషన్ అన్నారు. ఈ సందర్భంగా చేనేత ఆయనకు నాయకులు మగ్గంను బహుకరించగా, గొర్రెల కాపరులు మేకను ఆయనకు అందించి ఆయా సామాజిక వర్గాల మద్దతును తెలియజేశారు. అనంతరం వెంకటేష్ తన నామినేషన్ దాఖలు చేశారు. ప్రచార ర్యాలీలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డాక్టర్ హైమా సుబ్బారావు, బిరక సురేంద్ర పాల్గొన్నారు.

అట్టహాసంగా ముత్తుముల అశోక్‌రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా ముత్తుముల అశోక్‌రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ర్యాలీగా బయలుదేరి రిటర్నింగ్ కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారి నాగజ్యోతి వద్ద నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి బెల్లంకొండ సాయిబాబు, భాస్కర్ రెడ్డి, ముత్తుముల కష్ణ కిశోర్ రెడ్డి, కమతం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.ఎ ామినేషన్ అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ టీడీపీ అధ్యక్షులు

ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముత్తుముల

నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు అందిస్తున్న సూపర్ సిక్స్ పథకాలే ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువస్తాయని అన్నారు. మాగుంట శ్రీనివాసులురెడ్డిని, తనను గెలిపించాలని ముత్తుముల అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భారీగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

తెలుగుదేశం విజయం తథ్యం

అట్టహాసంగా దామచర్ల జనార్ధన్ నామినేషన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యమని తెలుగుదేశం పార్టీ ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్ అన్నారు. భారీ గజమాలలు, టిడిపి శ్రేణుల కోలాహలం, టిడిపి-జనసేన-బిజెపి నాయకుల ఆనందోత్సాహాల నడుమ కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. దామచర్ల జనార్ధనరావు నామినేషన్ సందర్భంగా ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ పాదయాత్ర చేపట్టారు. పూలతో అలంకరించిన వాహనంపై కూటమి అభ్యర్థి దామచర్ల జనార్ధనరావుతో పాటు టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా పివి శివారెడ్డి, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మంత్రి శ్రీనివాసరావు, మేడికొండ మోహనరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, వై.శశికాంత్ భూషణ్, కామేపల్లి శ్రీనివాసరావు, కూటమి నేతలు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మినీ స్టేడియం వద్ద దామచర్ల జనార్ధనరావుకు క్రేన్ సహాయంతో భారీ గజమాలను పార్టీ నాయకులు వేశారు. తెలుగు మహిళలు పసుపు రంగు చీరలు, టోపీలు ధరించి పాదయాత్రలో పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దామచర్ల జనార్ధనరావు టీ-షర్టులు, పసుపు రంగు

నామినేషన్ దాఖలు చేస్తున్న దామచర్ల జనార్ధన్

షర్టులు వేసుకొని సందడి చేశారు. కేరళ సంప్రదాయ నృత్యం పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు టిడిపి నాయకులు సైకిల్ గుర్తుతో కూడిన పసుపు రంగు బెలూన్లతో పాదయాత్రలో పాల్గొన్నారు. రహదారికి ఇరువైపులా జనం తండోపతండాలుగా దామచర్ల జనార్ధనరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం దామచర్ల జనార్ధనరావు ఒంగోలు ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి సుబ్బారెడ్డికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కార్యక్రమంలో దామచర్ల సతీమణి నాగసత్యలత, కుమార్తె అనీషా లక్ష్మి, టిడిపి నాయకులు చుండి శ్యామ్, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, మాలెంపాటి కృష్ణారావు, అప్పాజి, పెద్దిశెట్టి చంద్ర, రావుల పద్మజ, నాళం నరసమ్మ, ఆర్ల వెంకటరత్నం, టి.అనంతమ్మ, పసుపులేటి సునీత, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లు పూర్తి చేసి..ఇస్తాం

అనంతరం మీడియా పాయింట్‌లో దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ తన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జనం పలుకుతున్న నీరాజనాలతో ఎన్నికలతో టిడిపి గెలుపు తథ్యమని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే ఒంగోలు నగర ప్రజలకు ప్రతి రోజు మంచినీరు ఇచ్చే పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. గతంలో పోతురాజు కాల్వ ఆధునీకరణకు రూ.85 కోట్ల అంచనాలతో ప్రారంభిస్తే ఐదేళ్ళ కాలంలో పూర్తి చేయలేకపోయారన్నారు. అధికారంలోకి రాగానే పోతురాజు కాల్వ ఆధునీకరణను పూర్తి చేస్తామన్నారు. టిడ్కో ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన 6 వేల మందికి అందజేస్తామని తెలియజేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబుల్, ఒంగోలు సుందరీకరణ, పార్కులను అభివృద్ధి చేస్తామన్నారు. వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాస రెడ్డి మరోసారి మోసం చేయటానికి ప్రజల మధ్యకు వస్తున్నారని, టిడిపి హయాంలో, వైసిపి హయాంలో జరిగిన అభివృద్ధిని పోల్చుకొని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యక్కల తులసీరావు, బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యానం చిన్నయోగయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా: ఎంఎం.కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న చంద్రబాబు ప్రజా సేవకుడని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలోని వాడరేవు గ్రామ పంచాయతీలో పిన్నిబోయిన రామకృష్ణ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపికు మద్ద తిచ్చి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని కొండయ్య తెలిపారు.

పార్టీలో చేరిన వారితో ఎంఎం.కొండయ్య

వైపాలెంలో హ్యాట్రిక్ కొట్టాలి

- అభివృద్ధి బాధ్యత నాది.. - చంద్రశేఖర్‌ను గెలిపించే బాధ్యత మీది - వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

'యర్రగొండపాలెంలో ముచ్చటగా మూడో సారి వైసీపీ జెండా ఎగరాలి. హ్యాట్రిక్ కొట్టాలి. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాది.. తాటిపర్తి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మీది' అని వైసీపీ ఒంగోలు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. వైసీపీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం తాటిపర్తి చంద్రశేఖర్ నామినేషన్ వేయనున్న సంధర్భంగా జరిగిన భారీ ర్యాలీని ఉద్దేశించి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడం చూస్తుంటే జగనన్నపై, తాటిపర్తి చంద్రశేఖర్‌పై ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉన్న తాటిపర్తి చంద్రశేఖర్‌ను, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రశేఖర్ అందరికి ఉపయోగపడే వ్యక్తి అని, అందరూ ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే రెండోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ర్యాలీలో మాజీ మంత్రి

తాటిపర్తి నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ

బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొని అభివాదం చేయడంతో కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం కనిపించింది. 'చంద్రశేఖర్‌ను, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించండి మీ అందరికి అండగా ఉంటారు. మంచి వ్యక్తులు. ప్రజల బాధలు తెలిసిన వారు' అని పేర్కొన్నారు. తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గతం తాలుకు జ్ఞాపకాలను చెరిపివేసి భవిష్యత్ బాగు కోసం పోరాడుదామని తెలిపారు. అందరం కలిసి కట్టుగా యర్రగొండపాలెం అభివృద్ధికి చేయి చేయి కలిపి ముందుకు సాగుదామని తెలిపారు. ఈ ర్యాలీ యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. అనంతరం యర్రగొండపాలెంలోని ఎన్నికల అధికారిణి కార్యాలయంలో తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌తో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారిణి డాక్టర్ పి శ్రీలేఖకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, వైసీపీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి యూసుబ్, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, కందుల వెంకటయ్య, గుమ్మా పద్మజ యల్లేష్, కోట్ల సుబ్బారెడ్డి, పెద్ద గురవయ్య, జడ్పిటిసిలు చేదూరి విజయభాస్కర్, మాకం జాన్‌పాల్, లతా చంద్రకాంత్, ఏరువ చలమారెడ్డి, వాగ్యా నాయక్, మండల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంటా వెంకట రమణారెడ్డి, సింగారెడ్డి పోలిరెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, ఏకుల ముసలారెడ్డి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.